కల్వర్టు పనులను ప్రారంభించిన మేయర్

కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ నీతూ కిరణ్

కంఠేశ్వర్, జూలై 4 : జిల్లా కేంద్రంలోని 26,46,48వ డివిజన్లలో కల్వర్టు పనులను మేయర్ దండు నీతూకిరణ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగ మేయర్ మాట్లాడుతూ.. నగరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్లతో కలిసి కృషి చేస్తున్నామని అన్నారు. పనులను త్వరితగతిగ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వనిత, అక్బర్ హుస్సేన్, నాయకులు అరుణ్, రాము, ఇంజినీర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో అల్లూరి విగ్రహానికి మేయర్ నీతూకిరణ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

కవితల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

ఖలీల్‌వాడి, జూలై 4 : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థాపకత అనే అంశాలపై జిల్లా కేంద్రంలోని శంకర్‌భవన్ పాఠశాలలో నిర్వహించిన కవితల పోటీల్లో మోపాల్ మండలంలోని కంజర జడ్పీహెచ్ఎస్ ఎనిమిదో తరగతి విద్యార్థిని రాచర్ల సాహితీ ప్రథమ బహుమతి సాధించినట్లు హెచ్ఎం గోపాలచారి తెలిపారు. ప్రతిభ చూపిన సాహితీని, శిక్షణనిచ్చిన ఉపాధ్యాయులు అరుణశ్రీ, గోపాలకృష్ణను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, ఎంఎస్.రాణి, కాంతికిరణ్, ఉమాగౌరి, భూమయ్య, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి

ఇందల్వాయి, జూలై 4 : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మూడెల్ల తులసమ్మ మూడు రోజుల క్రితం తన భూమిని కొందరు కబ్జా చేసేందుకు యత్నించగా అడ్డుకుంది. ఈ క్రమంలో ఆమె గాయపడగా విషయం తెలుసుకున్న జిల్లా ముదిరాజ్ సంఘ సభ్యులు గురువారం తులసమ్మను పరామర్శించారు. కబ్జా చేసిన భూమిని సైతం పరిశీలించి తహసీల్దార్ వెంకట్‌రావు, ఎస్సైకి ఫిర్యాదు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు శివ కోరారు. బాధితురాలికి జిల్లా ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో నాయకులు మొచ్చ గోపాల్, సంతోష్, ఆరెట్టి రఘు, ఎర్రన్న ఉన్నారు.

బదిలీ, ప్రమోషన్‌పై వెళ్లిన టీచర్లకు సన్మానం

డిచ్‌పల్లి, జూలై 4 : మండలంలోని సుద్దులం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదేండ్లపాటు విధులు నిర్వహించి బదిలీ, ప్రమోషన్‌పై వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల శ్రేయస్సు, పాఠశాల అభివృద్ధి కోసం బదిలీ, ప్రమోషన్‌పై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీదేవి, రమేశ్, సుమలత ఒక్కొక్కరూ రూ.5 వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్, గ్రామపెద్దలు సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, వినయ్, భూమేశ్, హెడ్మాస్టర్ బి. గంగారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరానికి హైకోర్టు మాజీ జస్టిస్ పి.ప్రకాశ్‌రావు గురువారం విచ్చేయగా.. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. –వినాయక్‌నగర్, జూలై 4

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | నిజామాబాద్ శాఖ

స్వాధీనతా ప్రకటన
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(1) క్రింద

దిగువ సంతకందారు **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) మరియు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 32022024.62 (మూడు కోట్ల ఇరవై లక్షల ఇరవై రెండు వేల ఇరవై నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: M/s శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ (భాగస్వామ్య సంస్థ) మరియు భాగస్వాములు 1. కూన చిన్న బాషయ్య, 2. కూన రాజయ్య, 3. కూన విశ్వనాథం, 4. కూన రమేష్, 5. కూన శ్రీనివాస్, 6. కూన వరలక్ష్మి, 7. కూన వెంకటేష్ మరియు గ్యారంటార్స్, 1. కూన చిన్న బాషయ్య, 2. కూన రాజయ్య, 3. కూన విశ్వనాథం, 4. కూన రమేష్, 5. కూన శ్రీనివాస్, 6. కూన వరలక్ష్మి, 7. కూన వెంకటేష్, 8. శ్రీమతి కూన సుజాత, 9. శ్రీమతి కూన సుజాత అలియాస్, చిన్న సుజాత, 10. శ్రీ కూన వేణు గోపాల్, 11. శ్రీ కూన వంశీకృష్ణలను** కోరుతూ 03.04.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **29 జూన్, 2024న** స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా రుణగ్రహీతకు, గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 3,31,28,376.62 (మూడు కోట్ల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఆరు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే)** (29.06.2024 నాటికి అసలు ప్లస్ వడ్డీ), ప్లస్ 30.06.2023 నుడి దానిపై వడ్డీ మరియు రాబట్టుకొను వరకు ఇతర వ్యయాల మొత్తం కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

1) **ఆస్తి యజమాని:** M/s వెంకటాద్రి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని భాగస్వాములు – శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో, నిజామాబాద్ జిల్లా మరియు మండలం, ఖానాపూర్ గ్రామం వద్ద గల, ఎ. 1–18. 44 గుంటలు (7071.24) చ.గజాలు లేదా 5912.26 చ.మీటర్లు మరియు RCC రూఫ్డ్ రూమ్ 337.37 చ.అ. టిన్‌షెడ్ రూఫ్డ్ 10792.07 చ.అ. మరియు టిన్ షీట్ హెడ్ రూమ్స్ 3868.50 చ.అ. నిజామాబాద్ జిల్లా మరియు మండలం, ఖానాపూర్ గ్రామం శివారులోని సర్వే నం.లు 893,894,895 మరియు 896 పార్ట్‌లో గల, G.P.No. 6–121 కలిగిన M/s వెంకటాద్రి ఇండస్ట్రీస్ పేరున మరియు శైలిలోని, ఖాళీ ప్రదేశంతో ప్రస్తుతమున్న రైస్‌మిల్, గోడౌన్, టిన్ షెడ్ మరియు RCC రూఫ్డ్ ఆఫీస్ రూమ్. సరిహద్దులు: ఉత్తరం: కామన్ దారిలో సంబంధిత అవిభాజ్య వాటాను అన్యాక్రాంతం చేయు హక్కుతో అన్ని పార్టీల ప్రైవేట్ కామన్ దారి. దక్షిణం: షెరోళ్ల గాలయ్య యాదవ్ ఖాళీ భూమి, తరువాత శ్రీ కూన చిన్న బాషయ్య మరియు ఇతరుల భూమి, తూర్పు: M/s పద్మావతి అగ్రో ఇండస్ట్రీస్ ఆస్తి, పడమర: రోడ్.

2) **ఆస్తి యజమాని :** శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో నిజామాబాద్ జిల్లా మరియు మండలం, అర్సపల్లి శివారులోని సర్వే నం.లు 294/A, మరియు 294/Ee భాగాగాగా ఉన్న ఎ.0.21.21 గుంటలు లేదా 2566.41 చ.గజాలు లేదా 2145.77 చ.మీటర్లు విస్తీర్ణపు భూమి, సరిహద్దులు: ఉత్తరం: రెండవ పార్టీ (కూన చిన్న బాషయ్య మరియు ఇతరులు)కు కేటాయించబడిన షెడ్యూల్ ఆస్తి "B–2" దక్షిణం: రైల్వే సరిహద్దు. తూర్పు: మొదటి పార్టీ (శ్రీమతి ఎల్. రాధాబాయి మరియు ఇతరులు)కు కేటాయించబడిన షెడ్యూల్ "A2" ఆస్తి. పడమర: షెరోళ్ల గాలయ్య యాదవ్ ఖాళీ భూమి.

3) **ఆస్తి యజమాని:** శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో, నిజామాబాద్ జిల్లా మరియు మండలం, ఖానాపూర్ గ్రామం శివారులో సర్వే నం. 893, 894, 895, 896 పార్ట్‌లో, G.P. నం. 6–121 కలిగిన, ఎ. 1–18.44 గుంటలు లేదా 7071.24 చ.గజాల లేదా 5912.26 చ.మీటర్లు విస్తీర్ణంలో ప్రస్తుతమున్న ఖాళీ ప్రదేశం: **సరిహద్దులు: ఉత్తరం:** కామన్ దారిలో సంబంధిత అవిభాజ్య వాటా అన్యాక్రాంతం చేయు హక్కుతో అన్ని పార్టీల ప్రైవేట్ కామన్ దారి. దక్షిణం: రెండవ పార్టీ (శ్రీ కూన చిన్న బాషయ్య మరియు ఇతరులకు)కు కేటాయించబడిన షెడ్యూల్ 'B–1' ఆస్తి మరియు షెరోళ్ల గాలయ్య యాదవ్ ఖాళీ భూమి. తూర్పు: లభిషట్టి రాధాబాయి మరియు ఇతరుల ఆవరణ. పడమర: రోడ్ మరియు షెరోళ్ల గాలయ్య యాదవ్ ఖాళీ భూమి.

4) **ఆస్తి యజమాని:** శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య, శ్రీమతి కూన సుజాత భర్త శ్రీ కూన రమేష్, శ్రీమతి కూన సుజాత అలియాస్ చిన్న సుజాత భర్త శ్రీ కూన శ్రీనివాస్, శ్రీ కూన వేణుగోపాల్ తండ్రి శ్రీ కూన విశ్వనాథం మరియు శ్రీ కూన వంశీకృష్ణ తండ్రి శ్రీ కూన విశ్వనాథం. **ఆస్తి వివరణ:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో నిజామాబాద్ జిల్లా మరియు మండలం, అర్సపల్లి శివారులోని సర్వే నం.లు 294/A, మరియు 294/Ee భాగాగాగ ఉన్న ఎ.2–07.56 గుంటలు లేదా 10594.76 చ.గజాలు లేదా 8858.27 చ.మీటర్లు విస్తీర్ణపు భూమి, సరిహద్దులు: ఉత్తరం: కామన్ దారిలో సంబంధిత అవిభాజ్య వాటా అన్యాక్రాంతం చేయు హక్కుతో అన్ని పార్టీల ప్రైవేట్ కామన్ దారి మరియు విష్ణుప్రియా ఇండస్ట్రీస్ ఆస్తి. దక్షిణం: రైల్వే సరిహద్దు. తూర్పు: కాలువ మరియు పొరుగువారి భూమి, పడమర: మొదటి పార్టి (శ్రీమతి ఎల్. రాధాబాయి మరియు ఇతరులు)కు కేటాయించబడిన షెడ్యూల్ A–1 మరియు A–2 ఆస్తులు.

తేది: 29.06.2024
ప్రదేశం: నిజామాబాద్

సం/– అధీకృత అధికారి,
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతుల అభిప్రాయాల మేరకే 'రైతుభరోసా' అమలు

జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీరాం

సారంగాపూర్, జూలై 4: రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా అమలు చేసేందుకు కొత్తగా విధి విధానాలు రూపొందించనున్నదని జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీరాం అన్నారు. నిజామాబాద్ రూరల్ మండలం మాధవ్‌నగర్ సొసైటీ చైర్మన్ దాసరి నాగేశ్వర్‌రావు అధ్యక్షతన గురువారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. రైతుభరోసా అమలు కోసం రైతుల సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సాగు చేసే రైతులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని గంట సాంబశివరావు అనే రైతు ప్రతిపాదించగా అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఎమ్మెల్యే, ఆపై స్థాయి రాజకీయ నాయకులకు రైతుబంధు వర్తింపజేయకూడదని వంగ రవీందర్, ప్రభుత్వ ఉద్యోగులకు రైతుబంధు వర్తింపజేయవద్దని సత్యనారాయణ, ఎకరాలతో సంబంధం లేకుండా సాగు చేసే రైతులందరికీ రైతుభరోసా వర్తింపజేయాలని ప్రభాకర్, రైతులు మహాజన సభలో ప్రతిపాదించగా రైతులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశంలో విండో వైస్‌చైర్మన్ పోతారెడ్డి, మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్, ఏఈవో స్వాతిలత, సొసైటీ సీఈవో వంశీకృష్ణ, మాధవ్‌నగర్, పాంగ్రా, కేశాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాధవ్‌నగర్ సొసైటీలో నిర్వహించిన ప్రత్యేక సభలో రైతుల అభిప్రాయాలు స్వీకరిస్తున్న జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీరాం

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

బోధన్ రూరల్/ఎడపల్లి/రెంజల్, జూలై 4: పంట సాగు చేసిన రైతులకు, ఐదెకరాల లోపు వారికి రైతు భరోసా పథకం అందించాలని రైతులు సూచనలు చేశారని డీసీవో శ్రీనివాస్ అన్నారు. బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో రైతు భరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయ సేకరణకు ప్రత్యేక మహాజన సభను నిర్వహించారు. కార్యక్రమానికి డీసీవో హాజరై రైతుల సలహాలు, సూచనలు సేకరించారు. డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్, ఏఈవో గంగాజాల, పాలకవర్గ సభ్యులు ఉన్నారు. ఎడపల్లి సొసైటీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక మహాజన సభ చైర్మన్ పోల మల్కారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ హాజరై మాట్లాడారు. అనంతరం పదవీ కాలం ముగిసిన సందర్భంగా జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్ దంపతులను సన్మానించారు. ఏవో సిద్ది రామేశ్వర్, సొసైటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని దూపల్లి, రెంజల్, నీలా, సహకార సంఘం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహాజన సభలు నిర్వహించారు. రైతుల అభిప్రాయాల మేరకు తీర్మానం చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ కాంత్‌రెడ్డి, క్లాస్టర్ అధికారి జావొద్దీన్, విండో చైర్మన్లు భూమారెడ్డి, మొహినుద్దీన్, ఎం. ఇమ్రాన్ బేగ్, సీఈవోలు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండిన వ్యాధిగ్రస్తులు వ్యాక్సిన్ తీసుకోవాలి

నవీపేట,జులై 4: 18 ఏండ్లు నిండిన వివిధ రకాల వ్యాధిగ్రస్తులు తప్పని సరిగా బీసీజీ వ్యాక్సిన్ తీసుకోవాలని నిజామాబాద్ టీబీ ప్రత్యేక అధికారి రవీంధర్‌గౌడ్ సూచించారు. గురువారం బినోలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యులు సామ్రాట్ యాదవ్, యూనట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్ కిషన్, ఏఎన్ఎం పుష్ప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దివ్యాంగులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిన్నచూపు

బోధన్, జూలై4: దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని దివ్యాంగుల హక్కుల జాతీ వేదిక జిల్లా అధ్యక్షుడు ఏశాల గంగాధర్ అన్నారు. గురువారం సాలూరా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గైని రాములు, షేక్ నజీర్, లక్ష్మన్ సింగాడి, పిల్లల చాంద్, పల్లికొండ చింటూ, ప్రభావతి, నిర్మల, హైమదీ బేగం, మహమూదా, సిరిగిరి దేవదాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మండల ప్రత్యేకాధికారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూలై4: ఎంపీటీసీల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం మండల ప్రత్యేకాధికారులను నియమించింది. పలు మండల కేంద్రాల్లో అధికారులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కమ్మర్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా డీఆర్డీవో సాయాగౌడ్, భీమ్‌గల్ మండల ప్రత్యేకాధికారిగా సీడ్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్కొండ మండల ప్రత్యేకాధికారిగా షేక్ రసూల్‌బీ , నవీపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మల్లికార్జున, మాక్లూర్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా యువజన, క్రీడల అధికారి ముత్తెన్న, జక్రాన్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తిరుమల ప్రసాద్, డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారిగా జిల్లా లేబర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ కమిషనర్ యోహాన్, ధర్పల్లి మండల ప్రత్యేకాధికారిగా నిజామాబాద్ డీఎల్‌పీవో ఎం.శ్రీనివాస్, కోటగిరి మండల ప్రత్యేకాధికారిగా డీఎల్‌పీవో సాయి బాబా బాధ్యతలు స్వీకరించారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

ఖలీల్‌వాడి/ధర్పల్లి/మోర్తాడ్/నందిపేట్/శక్కర్‌నగర్, జూలై 4 : జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు రమేశ్‌బాబు మాట్లాడుతూ.. నేటి యువత దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య సంస్మరణ సభలో ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ పాల్గొన్నారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పాల్గొన్నారు. మోర్తాడ్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య వర్ధంతి నిర్వహించారు. నందిపేట్ మండంలంలోని సీహెచ్.కొండూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుర్మ యాదవ యూత్ సభ్యులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి.. హాజరైన అర్బన్ ఎమ్మెల్యే

వినాయక్‌నగర్, జూలై 4: జిల్లా కేంద్రలోని కోటగల్లీలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించగా.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

నిజాయితీని చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్

వినాయక నగర్, జూలై 4: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో తన హ్యాండ్‌బ్యాగ్ పోగొట్టుకున్న ఓ ప్రయాణికురాలికి తిరిగి అందజేసి నిజాయితీని చాటుకున్నాడు ట్రాఫిక్ కానిస్టేబుల్ సంజీవ్. గురువారం మధ్యాహ్న సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ స్థానిక బోధన్ బస్టాండ్ పాయింట్‌వద్ద విధులు నిర్వర్తిస్తున్నాడు. అదే సమయంలో ఓ మహిళ బోధన్‌కు వెళ్లే బస్సు రావడంతో హడావుడిగా ఎక్కవడానికి వెళ్తుండగా తన హ్యాండ్ బ్యాగ్ కిందపడిపోయింది. దీనిని గమనించిన సంజీవ్ వెంటనే ఆబ్యాగును తీసుకొని ప్రయాణికురాలి వద్దకు వెళ్లి అందజేశాడు. బ్యాగులో వెండి వస్తువులతో పాటు కొంత నగదు కూడా ఉందని సదరు మహిళ తెలిపారు. తన బ్యాగును తిరిగి ఇచ్చిన హెడ్ కానిస్టేబుల్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ వెంకట నారాయణ ..కానిస్టేబుల్‌ను అభినందించారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

డిచ్‌పల్లి, జూలై 4 : విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ (ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీలో శాంతియుతంగా బంద్ నిర్వహిస్తే పోలీసులు ..వర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోకి వచ్చి విద్యార్థి సంఘాల నాయకులను ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ఎన్టీఏ బోర్డును వెంటనే రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పెదవి విప్పి సమస్యను పరిష్కరించాలన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేశ్, ఎన్ఎస్‌యూ యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిరే శ్రీశైలం, పీడీఎస్‌యూ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు అక్షయ్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు దినేశ్, నాయకులు రాజేందర్, చిత్రూ, శివకుమార్, రాజేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్‌ను ఖండిస్తున్నట్లు పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, రాజేందర్ తెలిపారు.

కేంద్రవిద్యాశాఖ మంత్రి వెంటనే రాజినామా చేయాలి

దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా డిచ్‌పల్లిమండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలను మూసివేసినట్లు పీవైఎల్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సాయినాథ్, అరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శ్రీకర్, తేజ, గణేష్ పాల్గొన్నారు.

చిన్నారుల అస్వస్థతపై కదిలిన అధికారులు

రెంజల్, జూలై 4: మండలంలోని కందకుర్తి ఇందిరమ్మ కాలనీలో కలుషితమైన నీరు తాగి చిన్నారుల అస్వస్థత శీర్షికన గురువారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి నీటి సరఫారా విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. అస్వస్థతకు గురైన చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను జిల్లా ఆరోగ్య, విద్య భోధకుడు డాక్టర్ వేణుగోపాల్‌రావు అడిగి తెలుకున్నారు. సిజనల్ వ్యాధులపై ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాల విద్యార్థులకు జాగ్రతలను వివరించారు. ఇందిరమ్మ కాలనీలో పైపులైన్ ద్వారా అందే తాగునీటిలో డ్రైనేజీ మురికి నీరు కలుషితమ